

JESUS REDEEMS MINISTRIES
యవ్వనస్థుల ప్రపంచం
మే 2025
సంకోచించి నిలబడినది చాలును;
ఆలస్యముకావించినది చాలు, ఇక
విశ్రాంతి లేకుండా
పరుగెత్తు...



# ప్రధానద్వారము

## నాకు ప్రియమైన యవ్వనస్థుల్లారా!

యేసు క్రీస్తు నామములో నా యొక్క ప్రియమైన శుభములు!

మనము అంత్యకాల ఉజ్జీవపు కాలములో దేవునికొరకు ధృఢముగా పరుగెత్తుచున్నాము అన్నవిషయమును మరచిపోకూడదు. దేవుడు మనవద్ద ఎదురుచూచుచున్నది తీవ్రత, విధివిధానం, వేగం, మనము దేవునికొరకు ఎటువంటి పరిచర్య చేసినను, అందులో ఒక తీవ్రత ఉండవలెను. అదే సమయములో ఆ పరిచర్యను ఎంత తెలివిగా చేయుచున్నాము అని మనల్ని పరిశీలించి చూడవలెను. రెండు నెలలు చెయ్యవలసిన దేవుని పనిని నాలుగు నెలలైనను చెయ్యలేదంటే, విధివిధానం చక్కగా లేదని అర్థం.

బబులోను బానిసత్వము నుంచి ఇశ్రాయేలు ప్రజలు యెరూషలేముకు ఆలయమును నిర్మించుటకు బయలుదేరి వచ్చి, ఆలయమునకు పునాదిని వేశారు. కొన్ని వ్యతిరేకతలు కలిగినవెంటనే, ఆలయమును నిర్మించవలసిన సంవత్సరములు మంచాన పడినట్లుగా ఆపివేశారు. కొందరు దేవుని పనిని మరచి సొంత పనిని చేయుటను ప్రారంభించేశారు. దేవుని రాజ్యపని కొరకు ఆలయమును నిర్మించకుండా, సొంత ఇండ్లను నిర్మించుటను ప్రారంభించారు. దేవుని ప్రణాళికలో విధివిధానమును మరచి ప్రజలకు దేవుని వాక్యము వచ్చిన పిమ్మట బలపడి వేగముతో వ్యతిరేకతలను దాటుకొని ఆలయమును కట్టి ముగించారు.

పలు సమయములు దేవుని యొక్క పనిని చెయ్యనివ్వకుండా, మనల్ని అలసత్వము బలహీనత తాకిడిచేసేటప్పుడు, దేవుడు తానే మనలని బలపరచి స్థిరపరచి దేవుని కొరకు వేగముతో, దేవుని పనిని విశ్రాంతి లేకుండా పరుగెత్తి పరుగెత్తి చేయుటకు కృపను, శక్తిని అనుగ్రహించును.

## మనము ఎందుకు వేగముగా చెయ్యవలెను?

కారణం, పరలోకం తొందరపరచబడుచున్నది. కాబట్టి ప్రతి పరిచర్యలోను యవ్వనస్థులైన మీరు, తీవ్రముగా చాకచక్యముతోను, వేగముతోను పనిచేయుటకు మిమ్మల్ని అప్పగించుకొనవలెను. తీవ్రత, విధివిధానము, వేగం ఈ మూడు ప్రభువు కొరకు పెద్ద కార్యములను చేయుటకు ప్రతియొక్క సేవకుని మధ్య కనబడవలెను.

అపోస్తలుడైన పౌలు తన యొక్క కాళ్ళకు విశ్రాంతి లేకుండా, తీవ్రముగా సువార్త పనికొరకు పరుగెత్తుచుండెను. దావీదు తీవ్రముగా యుద్ధము చేయుటకు పరుగెత్తారు. ఎస్తేరు రాణియొక్క బట్వాడాదారులు తీవ్రముగా గుఱ్ఱముల మీదను, బీజాశ్వములమీదను బయలుదేరి సువార్తను ప్రకటించారు.

ఇలా ప్రతి ఉజ్జీవ వీరుడు పనిచెయ్యవలెను.



**Igniters అయిన మీరు మీ యొక్క**

| | |
|---|---|
| **తీవ్రతను** | - దేవుని ప్రణాళికలో చూపించవలెను |
| **చాకచక్యమును** | - ఉజ్జీవ దర్శనమును నెరవేర్చుటలో చూపించవలెను. |
| **వేగం** | - మీ యొక్క గుర్తుగా మార్చబడవలెను. |

**సంకోచించి నిలబడినది చాలును; ఆలస్యముకావించినది చాలు... ఇక విశ్రాంతి లేకుండా పరుగెత్తే పాదములుగా మన కాళ్ళు మారవలెను!**

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి.లాజరస్

# క్రీస్తు కొరకు స్థిరంగా నిలిచిన శిష్యులు !




**క్రీస్తు కొరకు స్థిరంగ నిలిచిన శిష్యులలో ఈ నెల అపోస్తలుడైన పేతురును గురించి చూడబోవుచున్నాము. స్థిరంగా నిలబడుట అనేదానికి వ్యతిరేకం తృణీకరించుట. ఈ అపోస్తలుడు మనలాగానే ఇతరులకు భయపడి 3 సార్లు క్రీస్తుని తృణీకరించాడు.**

క్రీస్తు మీద ఉన్నటువంటి ప్రేమచేత కోట లోపలివరకు వెళ్ళినవ్యక్తే, అయినను ఆయనలో తగినంత బలము లేదు. మొదటగా ఒక పనిమనిషితో నాకు ఆయన తెలియదు అని తృణీకరించారు (మత్తయి. 26:69-70). రెండవదిగా మరలా ఒక స్త్రీ ఆయనను చూచి మీరు కూడ యేసయ్యతో ఉన్నవారు అని చెప్పినప్పుడు నేను ఆయనను ఎరుగను అన్నారు (మత్తయి. 26:71-72). మూడవ సారి అలాగే తృణీకరించారు.

అయినను కోడి కూసినవెంటనే క్రీస్తు తనతో చెప్పిన మాటను తలంచుకొని (మత్తయి. 26:71-75) మనసు నొచ్చుకొని ఏడ్చారు. ఈ మారుమనస్సు ఆయన జీవితములో ఒక మార్పును తీసుకొని వచ్చియుండవచ్చును. మన యొక్క జీవితములో మనము కూడ "క్రీస్తు నాకు తెలియదు నేను క్రైస్తవుడిని కాను" అనే దానివలే నడుచుకొనిన అన్ని పరిస్థితులకొరకును మొదటగా మనసు నొచ్చుకొని ప్రార్థించవలెను.

మనము లోకాంతమువరకు క్రీస్తు కొరకు స్థిరంగా నిలుచుటకు, సాక్షిగా జీవించుటకు పరిశుద్ధాత్ముని యొక్క నింపుదల మనకు మిక్కిలి అవశ్యకముగా ఉన్నది (అపో. 1:8). పరిశుద్ధాత్ముని చేత నింపబడిన పేతురు చేత ధైర్యముగా క్రీస్తుకొరకు నిలబడుటకు సాధ్యపడినది. మనవంటి బలహీనమైన ఈ అపోస్తలుడు పరిశుద్ధాత్ముని బలము చేత తన జీవితము అంతము వరకు నిలిచియుండి సిలువలో తలక్రిందులుగా కొట్టబడుటకును తనను అప్పగించుకొన్నారు.



**మన జీవితములోను క్రీస్తు కొరకు నిలిచియుండవలెను అని కోరుకునే మనకు ఉండవచ్చును. అందుకు పరిశుద్ధాత్ముని చేత మనము నింపబడుట ఆవశ్యకము. పరిశుద్ధాత్ముని నింపుదలకొరకు, బలము పొందుకొనినవారి కొరకు, దాహముతో ప్రార్థించుదాం. ఈ అంత్యదినములలో మనకు కలిగే ప్రతి పరిస్థితులలోను మనము క్రీస్తుని తృణీకరించకుండా పరిశుద్ధాత్ముని బలముచేత క్రీస్తు కొరకు నిలిచియుండెదము. ఈ అపోస్తలునివలె మన జీవితము ద్వారా క్రీస్తుని మహిమపరచెదము. ఆమెన్...!**





# ఆత్మవిశ్వాసమే హెచ్చుదల!

రోమన్ క్యాథలిక్ కుటుంబములో ఒకే కుమార్తెగా జన్మించి, ఇంజనీరింగ్ చదివి, ప్రభుత్వ ఉద్యోగము కొరకు పలు అవమానములను ఎదుర్కొని, అవిశ్వాసమైన మాటలను విని, యేసయ్య యొక్క వాక్యమును మాత్రమే నమ్మి, తన యొక్క కళ కొరకు ప్రయాసపడి, నేడు ప్రభుత్వ అధికారిగా పనిచేయుచున్న సహోదరితో ఒక ఇష్టాగోష్టి...

### మీ కుటుంబమును మరియు చిన్ననాటి ప్రాయమును గురించి చెప్పండి?

నా పేరు ఎస్తేర్ బేబి. నేను తూత్తుకుడి జిల్లా కోవిల్‌పట్టి అనే ఊరులో పుట్టి పెరిగాను. అక్కడే నేను పాఠశాల కళాశాల చదువును చదివాను. నేను ఒక రోమన్ క్యాథలిక్ క్రైస్తవ కుటుంబములో జన్మించి, మిక్కిలి భక్తితో పెంచబడ్డాను. అందులో ఏమేమి పారంపర్యంగా ఉన్నదో దానినంతా అనుసరించుచు వచ్చాను. నేను నా తల్లిదండ్రులకు ఒకే కుమార్తెని. చిన్ననాటినుంచే బాగా చదివేదానిని. ఇంజనీరింగ్ చదువును 2012వ సంవత్సరం చదివి ముగించి, ప్రభుత్వ ఉద్యోగము కొరకు ప్రయత్నము మొదలుపెట్టాను.

### సరే... ప్రభుత్వ ఉద్యోగము కొరకు ప్రయత్నము చేశారు... అది సఫలమైనదా?



కుటుంబ పరిస్థితులు మరియు వ్యక్తిగత సమస్యల నిమిత్తముగా ప్రభుత్వ ఉద్యోగముకొరకైన ప్రయత్నమును చేయుటకు సాధ్యపడలేదు. 2020 జనవరి 1వ తేది నేను రక్షించబడ్డాను. దాని తరువాత నా యొక్క ఆత్మీయ జీవితములో మార్పులు కలుగుటకు ప్రారంభించబడినది. యేసయ్యను నేను ఎక్కువగా వెదికాను. పలు రకాలైన ఇక్కట్టైన పరిస్థితుల మధ్యలో, మరలా నేను ప్రభుత్వ ఉద్యోగమునకు ప్రయత్నము చేయునట్లుగా ప్రభువు నాతో మాట్లాడారు. ఎటువంటి నేపథ్యము, మనుష్య బలము లేకుండా దేవుని మీద గల నమ్మకముతో నేను మరలా ప్రయత్నము చేశాను. చుట్టు ప్రక్కల గలవారియొక్క అవిశ్వాసకరమైన మాటలకు మధ్యలో 2022 మొదలుకొని TN-PSC పరీక్షకు వ్రాయుటకు ప్రారంభించాను. ప్రారంభించిన ఒక నెల తరువాత నా యొక్క కుడి కంటిలో కొంచెం కొంచెంగా దృష్టి మాంద్యం ఏర్పడినది. ఎందుకొరకైన కారణం కనిపెట్టేలోపల 75% దృష్టి మాంద్యము కలిగినది (ఒక వారములో). మొత్తము కంటి పరిశోధనలు చేసిన పిమ్మట ఎటువంటి ఫలితం అని కనిపెట్టలేకపోయారు. అన్ని పరిశోధనలలోను Normal అని వచ్చినది. వైరల్ దుష్ప్రభావమైయుండవచ్చును అని

చెప్పారు. దీని కన్నా ఆలస్యము చేసినట్లయితే పూర్తిగా అంధత్వము కలుగచ్చును అని చెప్పి చికిత్సను ప్రారంభించారు.

కాని ఈ చికిత్సలో 100% దృష్టి మరల వచ్చును అని ఎటువంటి నిశ్చయత లేనందువలన. దుష్ప్రభావములు ఉంటుంది అని చెప్పారు. చికిత్స కూడా జరిగినది. వరుసగా 3 రోజులు drips ఎక్కింది, ఇంకా 40 రోజులు 3 పూటల మాత్రలు తీసుకొనవలెను అని, సలహా ఇచ్చారు. పరీక్ష దగ్గరవుతూ వచ్చినది. మాత్రలు తీసుకొనుట వలన లేచి నిలబడుటకు కుడా బలము లేకుండా, మిక్కిలి సొమ్మసిల్లుతో ఉండేదానిని.

**అచ్చచ్చో... ప్రభుత్వ ఉద్యోగమునకు ప్రయత్నించిన మిమ్మల్ని బలహీనత తాకినది... ఎలా ఆ బలహీనతను అధిగమించారు?**

"వైద్యులు, లేని దానిని ఉన్నదానివలె చెప్తారు; కాని వైద్యులకంతా వైద్యుడు యేసు ఉన్నారు. మీ తలమీద చేతులుంచి ప్రార్థించండి అని ప్రార్థించుదాం రండి కార్యక్రమంలో మోహన్ అన్న మాటిమాటికి చెప్పేవరు. అదేవిధంగా, ప్రతిరోజు బలహీనత మధ్యలో ప్రభువు వద్ద 'మీ యొక్క బలమును అనుగ్రహించండి' అని తలమీద చేతులుంచి ప్రార్థించుటకు ప్రారంభించాను. ప్రార్థించే కొలది ప్రభువు నాతో మాట్లాడారు. "నేనే నీకు నిత్య వెలుగుగా ఉండెదను" అని, "బలహీనతలో నా బలము పరిపూర్ణమగును" అని నన్ను ప్రతి రోజు బలపరచారు. అదే బలముతో మరలా నా యొక్క చదువును ప్రారంభించాను. Preliminary Exam వ్రాసేటప్పుడు కుడి కన్ను మీద చేతులుంచి మూసి, ఎడమ కంటి సహకారముతో మాత్రమే ఆ పరీక్షను వ్రాసాను. విజయమును పొందుకొనెదనా లేదా అన్న నమ్మకం లేనప్పుడు, ప్రభువు ప్రాథమిక పరీక్షలో నాకు విజయమును అనుగ్రహించారు.

ఒక వైపు బలహీనత, మరోవైపు ప్రభువు వాక్యము మాత్రము పట్టుకొని నడిచాను. ప్రతి రోజు స్తోత్రబలులను చెల్లించుచు వచ్చాను. ప్రాథమిక పరీక్షకు సిద్ధమైనప్పుడు ఆరోగ్యపరిస్థితి మిక్కిలి బలహీనపరచబడినది. ఆ క్షణములో Achievers-2023లో కలుసుకొన్నప్పుడు, ఒక విద్యార్థిని యొక్క బలహీనతను మార్చి సాక్ష్యముగా నిలిపినదానిని గురించి ఆ కూడికలో ఆమె పంచుకొన్నారు. నేను విశ్వసించి ప్రభువువద్ద, "నా బలహీనతను మార్చి వీరి వలే సాక్ష్యముగా మార్చండి" అని వేడుకొన్నాను. ప్రతిరోజు ప్రభువు వద్ద చెప్పి చెప్పి ప్రార్థించాను.

**సూపర్... ప్రార్థించారు... మీ విశ్వాస ప్రార్థనకు సమాధనము లభించినదా?**

అవును...! కొద్ది రోజులకు తరువాత నా కన్నులలో స్పష్టమైన చూపు కలిగినది. ఎల్లప్పుడు లేని స్థాయికి ఎక్కువగా వెలుగును నా కన్నులలో గ్రహించాను. అదే ఉద్వేగముతో చదువుటకు ప్రారంభించాను. Main Exam వ్రాసాను. అందుకొరకైన ఫలితాలు జనవరి 2024లో విడుదలయినది. నా యొక్క Overall Rank 3303, BC Communitty 1816. ఈ Rankలో ఉన్నవారికి ఉద్యోగము దొరుకుట కష్టం అని చెప్పారు. నేను ప్రభువు వద్ద; "ప్రభువా, పలు ఇక్కట్ల మధ్యలో మీరే నన్ను చదివించారు, ఈ చివరి క్షణాన్ని మీరే చూసుకొనండి" అని ఆయన వద్ద వదిలివేశాను. నేను కలిగియున్న విశ్వాసము మాత్రం నాకు తగ్గనే కూడదు అని వ్యక్తిగతంగా ప్రార్థించుచున్నప్పుడు, యాయీరు యొక్క విశ్వాసమును ప్రభువు జ్ఞాపకపరచి నాతో మాట్లాడినప్పుడు, నాకు నూతన బలము కలిగినది. ఎవరైన అపనమ్మకముతో మాట్లాడినను, దేనిని గురించి చింతించకుండా విశ్వాసముతో ప్రార్థించాను. 2024వ సంవత్సరం మే నెల 24వ తేది counsellingకొరకు లోపలికి వెళ్ళేటప్పుడు. 'ఖచ్చితంగా మీకు ఇది దొరుకుటకు అవకాశాలు తక్కువ' అని ఒక వ్యక్తి చెప్పారు. ఇంత దూరం నడిపించిన యేసు, చివరి వరకు నన్ను నడిపించును అని విశ్వాసముతో వెళ్ళాను. ప్రభువు నా కొరకు ఒక seat ఇచ్చి ఆ క్షణమందే అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకొని బయటికి వచ్చుటకు సహకరించారు. ఆ క్షణం నాకు ఏమి చెప్పేది అని తెలియకుండా, ఆనంద బాష్పాలతో ప్రభువుకు ఆ స్థలమందే 'యేసయ్య మీకు కృతజ్ఞతలు' అని చెప్పాను. నేను ఏమి మాట్లాడుటకు సాధ్యపడలేదు.



**సూపర్... స్వస్థత కొరకు ప్రార్థించిన మీకు ఉద్యోగము కలిగినది. ఈ ఉద్యోగమును మీరు ఎదురుచూశారా?**

January 1, 2020 వాగ్దానం రెండంతలుగా మీకు మేలు చేసెదను. ఎందులో రెండింతలు మేలు చేయును అని మాకు తెలియలేదు... కాని ప్రస్తుతం 2024లో ఉద్యోగమునిచ్చారు. ఉద్యోగము కొరకు స్థలము ఎంపిక చేసేటప్పుడు కూడా, 'నాకు మాట్లాడుటకు తెలియలేదు, మీరే నా కొరకు స్థలమును ఎంపిక చేయండి' అని అడిగాను. నేను తలంచి వెళ్ళినది ఒక స్థలం; కాని లోపలికి వెళ్ళి నేను చెప్పినది ఇంకొక స్థలం. ప్రభువు మహిమ కరముగా నడిపించి Medical & Rural Health Departmentలో ఒక స్థలమును ఇచ్చి, ప్రస్తుతం తిరుచ్చిలో ఉద్యోగము చేయుచున్నాను. ఎవరెవరు నా ద్వారా సాధించుటకు సాధ్యపడదు అని పరిహసించారో, వారి నోటిలోనే "ఎస్తేరు నీవు సాధించేశావు" అని చెప్పేటట్లుగా ప్రభువు నా పరిస్థితిని మార్చివేశారు.



**మీ యొక్క వివాహ జీవితము గురించి చెప్పండి?**

2013వ సంవత్సరం శ్రీ యూజిన్ గారితో నాకు వివాహము జరిగినది. అప్పుడు ఆయన సైన్యములో ఉద్యోగము చేయుచున్నారు. 2019లో స్వచ్ఛంద పదవీ విరమణ చేసి, తరువాత ప్రభుత్వ ఉద్యోగము కొరకు పలు ప్రయత్నములు చేసినకూడ అన్ని వ్యర్థమైనది. మనస్సు మిక్కిలి సొమ్మసిల్లిపోయిన పరిస్థితిలో ప్రతిరోజు అందరు నిద్రించిన తరువాత ప్రభువు పాదాలచెంత కూర్చొని ఏడ్చి ప్రార్థించేదానిని. అంతరంగమును చూచే తండ్రి బహిరంగముగా సమాధానమిచ్చును అనే వాక్యము చొప్పున, అందరు ఆశ్చర్యముతో చూచునట్లుగా Manager in Reliance Retail Ltd., MNC కంపెనీలో ఎటువంటి కఠోర శ్రమలు లేకుండ ఉద్యోగము లభించినది. నేడు ఆ స్థలములో హెచ్చించబడియున్నారు. మాకు 4వ తరగతి చదివే ఒక కుమార్తె ఉన్నారు.

**మీ యొక్క విజయము కొరకైన కారణములను చెప్పగలరా?**

* ప్రభువు వద్ద నేను కలిగిన విశ్వాసము.

* చిన్న పిల్లలవలే ప్రభువు వద్ద నాకు పాఠాలు నేర్పించండి, నా పేపరును Correction చేసివ్వండి అని ప్రభువు నేను అడిగిన స్నేహం.

* ప్రతి పరీక్షలోను 24 X 7 ప్రార్థన సహకార కేంద్రమునకు చరవాణి ద్వార పిలిచి, నా కొరకు సోదరసోదరీమణులవద్ద చేసిన ప్రార్థన.

* Achievers meetingలో ఇచ్చిన Prayer Card ఉంచి ప్రతి రోజు ప్రార్థన చేసేదానిని.

* అన్నింటికి పైన సమస్తమును ప్రభువు వద్ద అప్పగించుకొనెదను.

* నేను చదివిన రోజు మొదలుకొని Place Choosing వరకు నా ఇష్టముతో ఏది కాకుండా, 'ప్రభువా మీరే నన్ను చదివించారు, నాకు ఏది మంచి అని మీకు తెలియును, మీరే చూచుకొనండి' అని ప్రభువు చిత్తముచొప్పున ఆయన పాదముల వద్ద ఉంచేశాను.

**సూపర్... ప్రభువు మీ యొక్క హృదయము యొక్క కోరికను నెరవేర్చి సంతోషింపజేశారు. ఎదురుచూసినది జరుగలేదే అని సొమ్మసిల్లి పోయి యుండే యవ్వనస్థుల ప్రపంచం పాఠకులకు ఏమి చెప్పదలచుకొన్నారు?**

మొదటగా యేసయ్యను విశ్వసించవలెను. ఎవ్వరు ఏమి చెప్పినను దానిని చెవిలో వేసుకొనకుండా వాక్యమును గట్టిగా పట్టుకొనండి. ప్రతిరోజు లేఖనము చదివి ప్రార్థన చెయ్యండి. ప్రభువు మాట్లాడుటకు స్థానమివ్వండి. ప్రభువు ప్రథమ స్థానమునిచ్చి చూడండి. ప్రభువు మీకు మార్గము లేని చోటున మార్గమును కలిగించును.

**ప్రియమైన యవ్వనస్థులారా! సహోదరి మరియా ఎస్తేర్ బేబి చిన్న పిల్లలవలే. యేసయ్య మీద అంతులేని నమ్మకము, విశ్వాసము కలిగి ప్రార్థించి వేచియున్నారు. అంతేగాక, కఠిణముగా చదివారు. అందువలన ప్రభువు వారిని సాధకురాలిగా మార్చి నేడు ప్రభుత్వ అధికారిగా కూర్చోబెట్టియున్నారు. మీరు కూడా యేసయ్యను మొత్తముగా నమ్మండి! మిమ్మల్ని కూడ దేశములో యోసేపు వలే దానియేలు వలే హెచ్చించును...!**

# నేను ఒక ప్రార్థన వీరుడిని!!



## బ్రతిమలాడుకొని ప్రార్థించే ప్రార్థన!

**ప్రియమైన యవ్వనస్థులారా! నేను ఒక ప్రార్థన వీరుడిని అనే భాగము ద్వారా వరుసగా పలురకాలైన ప్రార్థనలను గురించి నేర్చుకొనుచున్నాము. దీనిని మనము చదివి వెళ్ళినట్లయితే మనకు ఎటువంటి ప్రయోజనము లేదు. దీనిని మనము వ్యక్తిగత ప్రార్థన సమయములో అభ్యసించినట్లయితే మన ప్రార్థన జీవితము వ్యత్యాసముగాను, ఆసక్తికరంగామారును. గడచిన నెల హన్నాయొక్క కన్నీటి ప్రార్థన పెద్ద ప్రవక్త జన్మించుటకు కారణమైనదానిని గురించి చదువుచున్నాము.**

బ్రతిమలాడుకొని మాట్లాడుట అనేది ఒకరి కొరకు ఇంకొకరు మాట్లాడుట. అందులోను సరైనదానిని చేయుటకు ఒకరికొరకు బ్రతిమలాడి మాట్లాడవలసిన అవసరము లేదు. తప్పు చేసిన ఒకరి కొరకు బ్రతిమలాడి మాట్లాడుట. “… పరిహరించితివా, లేనియెడల నీవు వ్రాసిన నీ గ్రంథములో నుండి నా పేరు తుడిచివేయుమని బ్రతిమాలుకొనుచున్నాననెను.” (నిర్గమ. 32:32) అని మోషే ప్రార్థించారు. అనగా తాను శిక్షించబడినను పరవాల్లేదు, తన ప్రజలు క్షమించబడవలెను అనేదే ఆయన యొక్క ప్రార్థనగా ఉండినది. ప్రజలకొరకు బ్రతిమలాడి ఎలాగైన దేవుని యొక్క కోపాగ్నినుంచి వారిని తప్పించవలెను అనేదే మోషే యొక్క ప్రార్థన యొక్క ఉద్దేశముగా ఉండినది.

మనము మన యొక్క అవసరతల కొరకు ఒక వేళ బ్రతిమలాడి ప్రార్థించియుండవచ్చును. కాని ఇతరులయొక్క అవసరతల కొరకు మనము ప్రార్థించే ప్రార్థనలు మ్రొక్కుబడిగా ప్రార్థించేదిగానే ఉన్నది. నేను ఏ పాపమును చెయ్యలేదు నేను ఎందుకు ప్రజలకొరకు ప్రార్థించవలెను, వీరు తాము చేసిన పాపము కొరకు శిక్షను అనుభవించుచున్నారు అని మోషే ప్రశాంతంగా ఉండలేదు. మోషే ప్రజలకొరకు తెరచిన వాకిలిలో నిలబడి బ్రతిమలాడి ప్రార్థించినందువలన (నిర్గమ 32:10-13). ప్రజల పాపమును తన మీద అంగీకరించి, వారి కొరకు ప్రభువు వద్ద మోషే బ్రతిమలాడి మాట్లాడి ప్రార్థించారు. ఇదే ప్రభువు ఎదురుచూచే ప్రార్థన. మోషే బ్రతిమలాడి ప్రార్థించినందు నిమిత్తము ప్రభువు యొక్క ఉగ్ర కోపము మారినది (నిర్గమ. 32:14), అప్పుడు ప్రభువు తమ ప్రజలకు చేయ దలచిన కీడు చెయ్యకుండునట్లు పశ్చాత్తాపపడ్డారు అని చదువుచున్నాము. బ్రతిమలాడు ప్రార్థనకు ఎంత శక్తి అని ఈ లేఖన భాగము మనకు చూపించుచున్నది.

ప్రియమైన యవ్వనస్థులారా! మన కన్నీటి ప్రార్థనకు చాలా శక్తికలదు. కాని మన అవసరతల కొరకు, ప్రపంచ విషయముల కొరకు మాత్రము దానిని వినియోగించి, నశించి పోవుచున్న ప్రజలకొరకు ప్రార్థించుటకు, తెరచిన వాకిలిలో నిలుచుటకు మనము తప్పిపోవుచున్నాము. మన యొక్క కన్నీటి ప్రార్థనే నశించిన పోవుచున్న ప్రజలను కాపాడే ఆయుధము. నేడు మొదలుకొని దేశముకొరకును, ప్రజలకొరకును తెరచిన వాకిలిలో నిలబడుటకు మిమ్మల్ని అప్పగించుకొనండి. విస్తారమైన ప్రజలు మీ ద్వారా నరకాగ్నికి తప్పించబడెదరు.

**… దివారాత్రము కన్నీరు విడుచునట్లు నా తల జలమయముగాను నా కన్ను కన్నీళ్ల ఊటగాను ఉండును గాక (యిర్మీయా9:1) అని ప్రార్థించిన యిర్మీయా ప్రవక్త ప్రార్థన మన ప్రార్థనగాను మారవలెను!!**



అన్నా నేను పదవ తరగతి పరీక్ష వ్రాసియున్నాను. బాగ చదివే విద్యార్థిని కాను: సుమారుగానే చదువుతాను నాకు Computer Science group తీసుకొని చదువవలెను అనేదే నా యొక్క కోరిక. కాని మా ఉపాధ్యాయులు మా తరగతిలో జరిగిన పరీక్షలో మార్కులను ఆధారము చేసుకొని, నీ వంటి Average మరియు Border Mark సాధించే విద్యార్థులకు దొరకదు. బాగా చదివేవారికి మాత్రమే కంప్యూటర్ సైన్సు Group దొరుకుతుంది అని ధృఢంగా చెప్పేశారు. కావాలంటే Commerce, History Group తీసుకొని చదవమని చెప్పారు. Computer Science చదివేసి Software Developer కావాలన్నదే నా యొక్క Aim. కాని ఉపాధ్యాయులు చెప్పేటట్లుగా ఇంకొక Group తీసుకొని చదివినట్లయితే ఎలా నా కల నెరవేరుతుంది? ఈ ప్రధాన పరీక్షలో మంచి మార్కులు సాధిస్తాను అనే నమ్మకముతో ఉన్నాను. నా వంటి Average మార్కు తీసుకునే విద్యార్థులకు కోరిక. కల ఉండకూడదా? ఏదైన ఒక Group తీసుకొనే చదవవలెనా?

- షైనీ, చెన్నై.




ప్రియమైన సహోదరి, మీ యొక్క కలలు ఉద్దేశములు నెరవేరునా అనే కలత భయము మిమ్మల్ని ప్రభావితము చేసియున్నది. అందమైన ఉద్దేశం, ఉన్నత దర్శనం గల మీకు నా యొక్క అభినందనలు. ఈ రోజులలో కళాశాల చదివి ముగించేటప్పుడు కూడ, భవిష్యత్తులో ఏమి చేయబోవుచున్నాము అని పలువురు పట్టభద్రులకు తెలియకున్నప్పటికి, పదవ తరగతిలోనే భవిష్యత్తులో ఏమి కావలెను అనే మీ యొక్క దూరదృష్టిని అభినందించతగినది.

షైనీ, మీ యొక్క ఇష్టము వచ్చినట్లు మీరు Computer Science చదివి ముగించి, ఖచ్చితంగా ఒక Software Developer గా అయ్యెదరు. అందులో ఎటువంటి సందేహము లేదు. కాబట్టి మనసు తొట్రపడనివ్వకండి.

మీ యొక్క ఉపాధ్యాయులు నిజమైన పరిస్థితిని చెప్పియున్నారు. ఆ Group చదువవలెను అంటే, తగినంత మార్కులు ఉండవలెను. ఎక్కువగా శ్రద్ధ వహించి చదివినట్లయితే మాత్రమే విజయము సాధించుటకు అవుతుంది. ఒక వేళ మీ యొక్క చదువు ఒక భారముగా ఉండకూడదు, సులభమైన Group తీసుకొన్నట్లయితే మీ ద్వారా చదువుటకు సాధ్యమవుతుంది, సులభంగా ఉత్తీర్ణత సాధించవచ్చును అనే మంచి ఉద్దేశముతో చెప్పియుండవచ్చును. కాబట్టి మీరు మీ ఉపాధ్యాయుని గురించి తప్పుగా తలంచవద్దు.

### షైనీ మీరు ఒక software developer కావలెను అంటే మీరు అమలుచేయవలసినవి...

నేను ఈ 10వ తరగతి పరీక్షలో తగినంత మార్కులు సాధిస్తాను అనే నమ్మకముతో ఉండండి.

ఇంకా 11వ తరగతి ప్రారంభమునుంచి మీ పాఠాలలో పూర్తి శ్రద్ధ వహించి చదవండి.

అనవసరమైన Distraction, Unwanted time waste విషయములకు స్థానమివ్వకూడదు.



Average Student గా ఉండినను Outstanding Student గా మారవచ్చును, కాని అందుకొరకైన Planning, Preparation, Presentation చేయుటకు నిర్లక్ష్యం చెయ్యకూడదు.

అనేకులు ఆశపడుతారు, కాని అందుకొరకైన Hard Work చేయుటకు మనస్సు రాదు, ప్రయత్నము కూడ ఉండదు.

11వ standard మాత్రమే మీ యొక్క లక్ష్యమును సాధించుటకొరకైన foundation. సరిగ్గా చదివినట్లయితే 12వ తరగతికి వెళ్ళునప్పుడు ఎక్కువ భారముగా ఉండదు.

ఇంకా పరీక్ష ఉందో లేదో ప్రతిరోజు 5 – 6 గంటల సేపు చదువుట మీ యొక్క Habit గా మారవలెను.

అంతేగాక Software Developerగా మారవలెనంటే, Computer Languages చాలా చదవవలెను. Java, C++, C Programming, Python ఇలా పలు Languages చదువుటకు అప్పుడే mind fix చేసుకొనండి.

12వ తరగతిలో ఇలా చదివినట్లయితేనే మీరు కోరుకొనిన Computer Science groupలో బాగ మార్కులు సాధించగలరు. ఇంకా కంప్యూటర్ courseలో ఇంకా చదివి ముగించవచ్చును. అలా శ్రద్ధవహించి చదవలేదంటే, మీ అధ్యాపకుడు చెప్పినట్లుగా ఓటమినే మీరు ఎదుర్కొనవలసినదిగా ఉంటుంది.

పైనీ, మీ లాగే నేను ఒక Average Student గానే ఉన్నాను. నా జీవితములో యేసయ్యను నమ్మినప్పుడు, ఆయన నా యొక్క కొంచెం జ్ఞానమును ఆశీర్వదించారు. పలు సందర్భాలలో ఓటమి మరియు Average Mark సాధించిన నాకు విజయమునందించి హెచ్చించారు.




దావీదు అనే యవ్వనస్థుడిని అందరు పక్కన పెట్టేసారు. అతని ద్వారా గొఱ్ఱెలు కాయుటకే సాధ్యపడుతుంది అని తలంచారు. అతని తండ్రియైన యెష్షయి దావీదు సహోదరులను సైన్యములో చేర్పించియున్నారు. కాని మొత్తము సైన్యమే గొల్యాతు అనే ఒక యుద్ధ




వీరుని చూసి కలతతో నిలబడినప్పుడు, యుద్ధమును గురించి కొంచెం కూడ తెలియని యవ్వనస్థుడైన దావీదు గొల్యాతుతో యుద్ధము చేసి జయించాడు. అల్పునిగా యెంచబడిన అతనిని దేవుడు ఆశీర్వదించి అతని యొక్క సహోదరులకు ముందుగా హెచ్చించారు.

**పైనీ, మీరు కూడ మీ జీవితములో యేసయ్య మీద నమ్మకముంచి, చదువుటకు ప్రయత్నించండి. ఎవరినైన హెచ్చించుటకును బలపరచుటకును ప్రభువు యొక్క హస్తముచేత సాధ్యమగును (1 దినవృత్తాంతములు. 29:12). విశ్వాసముగలవారిగా ప్రార్థనలో మనము వేటిని అడుగుతామో వాటినంతా పొందుకొనెదము అని ప్రభువు వాగ్దానమునందించియున్నారు (మత్తయి 21:22). విశ్వాసముతో కఠిణముగా చదవండి! ప్రభువు ఖచ్చితంగా జయమునసుగ్రహించును...!**

# దేవుడు కోరుకొనే ఉజ్జీవ దాహం

**నేను భూమిమీద అగ్నివేయ వచ్చితిని; అది ఇదివరకే రగులుకొని మండవలెనని యెంతో కోరుచున్నాను (లూకా 12:49)**







ఈ వాక్యమును మనము చదివేటప్పుడు ప్రభువు ఇందులో ఉజ్జీవమును గురించి మాట్లాడుచున్నాడు అనే విషయాన్ని తెలుసుకొనగలము. భూమి మీద, అనగా మనుష్యుల మీద ఉజ్జీవ అగ్ని వేయవలెను, దాని రగులుకొని మండవలెను అనేదే ప్రభువు యొక్క మనస్సులో రగులుకొని మండుచున్న దాహం. అదే ఆయన యొక్క ప్రార్థనగా కూడా ఉండవలెను. యేసు ప్రతిరోజు వేకువజామున లేచి ప్రార్థన చేశారు (మార్కు 1:35). సాయంత్రమున కొండమీదికి ఎక్కి ప్రార్థన చేశారు (మత్తయి 14:23). మరల కొండమీద ఎక్కి రాత్రంతా ప్రార్థనచేసేను (లూకా 6:12). ఇలా యేసు ఒక రోజుకి సుమారు 4 గంటల సేపు ఏకాంతంగా ప్రార్థన చేయవలెను అనేదానిని పరిశుద్ధులు పొందుపరచియున్నారు.

అంతేగాక యేసు తన యొక్క శిష్యులతో కలిసి ప్రార్థించినట్లు లేఖనము మనకు చెప్పుచున్నది. అలా ఆయన ప్రార్థించవలసిన **ఆవశ్యకత ఏమి? అగ్నిని వేసి ప్రపంచమంతటా రగులుకొని మండవలెను** అనేదే యేసయ్య యొక్క దాహము, కోరికగాను ఉండినది. పెంతకోస్తు అనే రోజు వచ్చినప్పుడు పై అంతస్తు గదిలో కలుసుకొన్నటువంటి 120 మంది మీద ఆ అగ్ని జ్వాలతో నిండిన నాలుకలు దిగివచ్చినది. అందరు పరిశుద్ధాత్మచేత నింపబడ్డారు. అపోస్తలులు 2వ అధ్యాయములో యేసు క్రీస్తు యొక్క కోరిక అక్కడ నెరవేరుటను మనము చూచుచున్నాము.

ఆ మేడ గదిలో ఏర్పడిన ఉజ్జీవ అగ్ని మనము జీవించే దేశములో కుమ్మరించబడవలెను అనే కోరిక దాహము మనకు కూడ ఉన్నది. మనము ప్రస్తుతం అంత్యకాల ఉజ్జీవమును ఎదురుచూచి ప్రార్థించుచున్నాము. ఇది దేవుని రాకడకు ముందుగా వచ్చే మహాగొప్ప ఉజ్జీవము. మొదటి శతాబ్దములో ఏర్పడిన ఉజ్జీవమును అపోస్తలులు 2వ అధ్యాయములో చదువుచున్నాము. దాని తరువాత వేల్స్ స్కాట్లాండ్, ఇంగ్లాండు, కొరియా, ఇండోనేషియా అని పలు దేశములలో కలిగిన ఉజ్జీవ చరిత్రలు మనకు తెలుసును. కాని మనము ప్రస్తుతము ఎదురుచూచుచున్నది లోకము కోల్పోయిన అంత్యకాల ఉజ్జీవముగా ఉండబోవుచున్నది. అందుకొరకే దేవుడు మనల్ని సిద్ధపరచుచున్నారు.

## ఉజ్జీవమును దర్శించుటకు మనము ఏమి చెయ్యవలెను?

## ఉజ్జీవమును గూర్చిన దాహము కోరిక మనకు ఉండవలెను!


ఉజ్జీవమే అన్ని సమస్యలకు పరిష్కారమును చూపుతుంది. సంఘములు ఎదుగుట ఎక్కువగును. సంఘములు రూపాంతరము చెంది విస్తారమైన ప్రజలు ప్రభువునందు నడిపించబడుదురు. ఈ ఉజ్జీవము వచ్చి తీరాల్సిందే అనే దాహము కోరిక మనలో ఉండినట్లయితే దానిని చూచుటకు సాధ్యపడుతుంది.

స్కాట్‌లాండ్ దేశము ఒక క్రైస్తవ దేశముగా ఉండినను, ఎక్కడ చూసినను మధ్యపాన దుకాణములు; ప్రజలు త్రాగి మత్తిల్లి నాట్య క్లబ్బులు తమ సమయమును వృద్ధాచేస్తూ యేసయ్యను మరచిపోయారు. అందువలన దేశము ప్రభువును వదిలి తొలగిపోయినది. ఆలయములు వెలవెలబోయినది. దీనిని చూసిన జాన్ నాక్స్ “ఉజ్జీవము కావలెను” అని పలు సంవత్సరములు ప్రార్థించారు. ఆయన యొక్క ప్రార్థనకు బదులుగా ఒక రోజు స్కాట్‌లాండ్ దేశమునకు దేవుడు ఉజ్జీవమును అనుగ్రహించారు. ఉజ్జీవము కలిగినవెంటనే మధ్యపాన దుకాణములు, నాట్య క్లబ్బులు అన్ని మూసివేయబడినవి. ఆలయమునకు వచ్చే ప్రజలు సంఖ్య పెరుగుటకు ప్రారంభించబడినది. ఒక పెద్ద ఆత్మీయ మార్పు ఆ దేశములో కలిగినది. ఆ ఉజ్జీవము స్కాట్‌లాండ్ దేశములో 100 సంవత్సరములు పెద్ద ప్రభావమును కలిగించింది అని చరిత్ర చెప్పుచున్నది.

వేల్స్ దేశము కొండలు, నదులు గల మిక్కిలి సౌందర్యవంతమైన దేశం. ఎంత అందమైన దేశమో ఆ స్థాయికి పాపము పెరిగిన దేశం. ఈవాన్ రాబర్ట్స్ అనే యవ్వనస్థుని హృదయం, “నా దేశము రూపాంతరము చెందవలెను” అని రగులుకొని మండినది. ఉజ్జీవము కొరకు దాహముతో 11 సంవత్సరములు ప్రార్థన చేశారు. 11 సంవత్సరములు ప్రార్థనకు తరువాత 1904లో ఉజ్జీవ జ్వాల కుమ్మరించబడినది. దాని ఫలితముగా మధ్యపాన దుకాణములు మూసివేయబడినది. ప్రజలు మధ్యపాన బాటిళ్ళను రోడ్డులో వేసి పగులగొట్టారు, ఈ విధంగా ఆ దేశములో గొప్ప మారుమనస్సు కలిగినది. ఆయన వెళ్లు ప్రతి స్థలమందు ప్రజలు కన్నీటితో మారుమనస్సుపొంది, రక్షించబడ్డారు. ఆలయములు నింపబడినవి. పెద్ద ఆత్మీయ మార్పు ఏర్పడి, సమాజములో మార్పు కలిగినది. 2 సంవత్సరములలో దేశము మొత్తము రూపాంతరముచెందినది.

ఆ ఉజ్జీవము ఐరోపా ఖండము మొత్తము వ్యాపించి, 1906వ సంవత్సరము అమెరికాలోను కలిగిన పెంతకొస్తు ఉజ్జీవము పుట్టింది. ఈ ఉజ్జీవమును చూసిన సీమోర్ అనే దైవజనుడు, అమెరికాలో అసూసా వీధిలో దేవుని యొక్క వాక్యమును ప్రకటించినప్పుడు పరిశుద్ధాత్ముడు కుమ్మరించబడి ఉజ్జీవము కలిగినది. అక్కడ వెలసినదే పెంతకొస్తు ఉజ్జీవము. దాని ద్వారా రూపొందించబడినవే ప్రపంచం మొత్తము ఉండే పెంతకొస్తు సంఘములు. ఉజ్జీవము అనేది ఒక దేశం, ఒక పట్టణం రూపాంతరము చెందించబడుట. పరిశుద్ధాత్ముని ద్వారానే దానిని చేయుటకు సాధ్యపడుతుంది. పరిశుద్ధాత్మ కుమ్మరించబడి విస్తారమైన ప్రజలు రక్షించబడుటయే ఉజ్జీవము. ఈ ఉజ్జీవమును మనము చూడవలెనంటే మన యొక్క దేశములో ప్రజలను గురించిన ఆత్మ భారము మనకు కలుగవలెను, మన యొక్క మోకాళ్ళు వంచబడవలెను. క్రయధనము సమర్పించబడవలెను. అప్పుడే మనము ఉజ్జీవమును చూచుటకు సాధ్యపడుతుంది.

**ప్రియమైన యవ్వనస్థులారా! ఉజ్జీవము అనేది కేవలం శబ్దముగా పాడుట, శబ్దముగా చేతులు తట్టి ఆరాధించుట కాదు. మీ హృదయములో ఉజ్జీవమును గురించిన భారం ఉన్నదా? తలంపు ఉన్నదా? సమర్పించుకొనుట ఉన్నదా? అని ఆలోచించి చూడండి. నేడు, “నేను ఉజ్జీవము కొరకు క్రయధనము సమర్పించి ప్రార్థించుటకు నన్ను సమర్పించుకొనుచున్నాను” అని అప్పగించుకొనండి? మీరు అలా సమర్పించుకొని ప్రార్థించేటప్పుడు, ప్రభువు మిమ్మల్ని జాన్ నాక్స్ వలె, ఈవాన్ రాబర్ట్స్ వలె, విలియం సీమోరయ్ వలె వినియోగించి మీ నిమిత్తం దేశములో మహా గొప్ప ఉజ్జీవమును అనుగ్రహించును అనే దాంట్లో ఎటువంటి సందేహము లేదు...!**



# విశ్రాంతి లేకుండా పరుగెత్తు!



కాలం అంత్యకాలముగా అయినందువలన, శత్రువు కూడ తనకు కొంచెం కాలము అనే దానిని తెలుసుకొని తీవ్రముగా కృషిచేయుచున్నాడు, మనము నిర్లక్ష్యముగా ఉండకుండా, విశ్రాంతి లేకుండ పరుగెత్తి రాజ్యము యొక్క సువార్తను ప్రజలకు ప్రకటించి, యేసయ్య యొక్క రాకడకు వారిని సిద్ధపరచవలెను. సువార్త మనిషిని మనిషిగా జీవించుటకు మార్గమును రూపొందించుచున్నది. అపనమ్మకమైన పరిస్థితిలో ఉండే ప్రజలకు నమ్మకమును కలిగించుచున్నది. ఈ నమ్మకమైన మాటలను ఎవరు తీసుకొని వెళ్లెదరు?? “అప్పుడు ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని” (యెషయా 6:8) అని దేవుని యొక్క హృదయము నేడు కోరుచున్నది.

షోమ్రోనును సిరియ సైన్యము ముట్టడివేసినందువలన దేశము మొత్తం క్షామము, ఆకలి జూలువిదిల్చింది. ఇశ్రాయేలీయులు తమ పిల్లలను చంపివేసి తినే పరిస్థితికి త్రోసివేయబడ్డారు. ప్రజల జీవితములో నమ్మకము కోల్పోయి ఎవ్వరికి తెలియకుండా తపించుచున్నారు. ఇశ్రాయేలు రాజు కూడ ప్రజల పరిస్థితిని చూసి సహాయము







చేయలేని పరిస్థితికి త్రోసివేయబడ్డారు. ఇటువంటి పరిస్థితిలో ఆ దేశమునుంచి **“అప్పుడు పట్టణము గుమ్మమునొద్ద నలుగురు కుష్ఠరోగులుండగా వారు ఒకరినొకరు చూచి-మనము చచ్చిపోవువరకు ఇచ్చట ఎందుకు కూర్చుండవలెను?”** (2 రాజులు 7:3) అని తెగింపుతో సిరియనుల దండునకు బయలుదేరి వెళ్లారు.

ప్రభువు సిరియా సైన్యమును రక్తంలేకుండా, శబ్దము లేకుండా సమరయ దేశమును వదిలి పరుగెత్తజేసెను. తరువాత ఈ 4 కుష్ఠరోగులు దండుపేటలోని గుడారములలోని వెళ్ళి తిని, త్రాగి తృప్తి పొందిన తరువాత వారు ఒకరిని ఒకరు చూచుకొని, మనము చేసేది న్యాయము కాదు ఈ రోజు సువార్తను ప్రకటించు రోజు, మనము మౌనముగా ఉండి తెల్లవారువరకు ఊరుకొనినయెడల అపాయము మనకు సంభవించును (2 రాజులు. 7:9) అని రాత్రికి రాత్రే తీవ్రముగా పట్టణమునకు పరుగెత్తి, రాజుకు ప్రజలకు విడుదల సందేశమును ప్రకటించి పెద్ద నాశనమునుంచి షోమ్రోను పట్టణమును కాపాడారు. సర్వసంపద తృప్తికరమైన భోజనము లభించి కూడా వారు సుఖభోగములతో జీవించకుండ, తమ యొక్క శారీరక బలహీనతను లెక్కచెయ్యకుండ వ్యతిరేకతలను దాటుకొని కూడా వారు ప్రజలకు సువార్తను ప్రకటించారు.

యేసు అనే సువార్త ఉండికూడ, మనలో అనేకులు, నాకు మాట్లాడటం తెలియదు అని, జ్ఞానము లేదు అని. నేను చెప్తే ఎవ్వరు వినరు అని సాకులు చెప్తామే తప్ప, వీరి వలె విశ్రాంతి లేకుండా పరుగెత్తి యేసయ్య యొక్క ప్రేమను ప్రకటించేవారు చాలా తక్కువ.

మే నెల మొత్తం ఆట మైదానములోను, సామాజిక మాధ్యమాలలోను సమయాన్ని వృధాచెయ్యకుండా, వేసవి సెలవులలో చల్లటి ప్రదేశములకు వెళ్ళి విశ్రాంతి తీసుకొనకుండా, ప్రజలు ఉండే స్థలములకు వెదకి వెళ్ళి క్రీస్తు ప్రేమను ప్రకటించుటకు ప్రయాసపడండి. ప్రభువు యొక్క సువార్త ప్రకటించుట మీ యొక్క బాధ్యతగా చెయ్యకుండా, ప్రేమతో చెయ్యండి. అందుకు తగిన ఫలమును పొందుకొనెదరు.



యేసయ్య శిష్యుడైన తోమా కూడా దేవుని ద్వారా పంపబడిన మిషనరీలు మనల్ని మన దేశమును ప్రేమించి విశ్రాంతి లేకుండా పరిగెత్తినందువలన, వారు విస్తారమైన ప్రజలను క్రీస్తునందు నడిపించారు.



1820 మొదలుకొని 1835 వరకు తిరునల్వేలి జిల్లాలో రేనియస్ అయ్యర్ అనే మిషనరీ ద్వారా విస్తారమైన ప్రజలు రక్షించబడ్డారు. ఇతను విశ్రాంతిలేకుండా పరుగెత్తినందువలన 15 సంవత్సరములలో సుమారు 370 కన్నా ఎక్కువైన సంఘములను, 107 ప్రాథమిక పాఠశాలలను స్థాపించి, క్రీస్తు సువార్తను మిక్కిలి తీవ్రతతో ప్రకటించారు. అంతేగాక లండన్ నుంచి తీసుకొని రాబడిన దాలిస్ కరపత్రములను వేలకొలది ముద్రించి, వినియోగించారు. ఇందువలన క్రీస్తు ప్రకటించే సమయము, సామాన్య ప్రజల అక్షరాస్యత పెరిగినది, ఇతని యొక్క సువార్త ప్రకటన పని ద్వారా 1825వ సంవత్సరం మాత్రము 3000కన్నా ఎక్కువమంది యేసు క్రీస్తుని అంగీకరించారు. ఇతను తన సువార్త కార్యక్రమమును అహర్నిశలు చేసినందువలన ఇతను తిరునల్వేలి జిల్లాయొక్క అపోస్తలునిగా నేటికి పిలువబడుచున్నాడు.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా! ఇక కాలము లేదు; కాలమును వినియోగించుకొనుటను నేర్చుకొనండి. ఒక రోజుకి ఒకరికైనా యేసయ్యను ప్రకటించవలెను అని నిర్ణయించుకొని, దానిని చేసి ముగించుటకు ప్రయాసపడండి. వ్యక్తిగతంగానో లేదా బృందముగానో చేరి తీవ్రముగా అవసరమైన ప్రజలవద్దకు వెళ్ళి నమ్మకముగల వాక్యములను చెప్పి ప్రజలను కాపాడుకొని క్రీస్తు వైపు వెళ్ళండి!!**

# సంచలన వార్తలు

Hello friends, అందరు ఎలా ఉన్నారు? సంచలన వార్తలు అనే ఈ శీర్షికలో మిమ్మల్ని మరలా కలుసుకొనుటలో నేను మిక్కిలి సంతోషించుచున్నాను!

ఇంటిని అభివృద్ధిచేయుటకు, దేశమును అభివృద్ధిచేయుటకు, రేపు బాగుండుటకు, నేడు శ్రమించే మంచి హస్తములారా మీ దరికి మీ అందరికి శ్రామికులదినోత్సవ శుభాకాంక్షలు!

రాత్రి పగలు చూడని ఈ యవ్వన వయస్సులో కఠోరముగా శ్రమించినట్లయితేనే భవిష్యత్తులో చక్కగా ఉండుటకు సాధ్యపడుతుంది అనే ఉద్దేశముతో శ్రమించే మీ ప్రతియొక్కరిని దేవుడు ఆశీర్వదించునుగాక.







మన పరిశుద్ధ గ్రంథములో క్రొత్తనిబంధన కాలములో మొట్టమొదటిసారిగా కలిగిన ఉజ్జీవమునకు తరువాత జరిగిన మొట్టమొదటి అద్భుతం అవిటివాడు స్వస్థపరచబడుటయే. పెంతకోస్తు రోజున దేవుడు తమ యొక్క శిష్యులను శక్తిచేత నింపినప్పుడు. వారు లోకమును కదిలించే అపోస్తలులుగా మారారు. జాలరివాడుగా ఉండిన పేతురు, యోహాను ప్రార్థించుటకొరకు దేవాలయమునకు వెళ్ళినప్పుడు వారివద్ద ఏదైన లభించును అని తలంచి బిక్షాటన చేసిన అవిటివానిని చూసి వెండి బంగారములు మా వద్ద లేదు, నజరేయుడైన యేసు క్రీస్తు నామములో లేచి నడువు అని చెప్పారు. వెంటనే అతని కాళ్ళు బలముపొందుకొని అతడు దిగ్గున లేచి నడచి దేవునిని స్తుతించి, దేవాలయమునకు వెళ్ళినదానిని మనము చూచుచున్నాము.

**ఇదంతా ఆ కాలంలోనేనా? అప్పుడు... ఇప్పుడు? అని ఆలోచించుచున్నప్పుడే ఒక సంచలన వార్త ఒకటి ఇంగ్లాండు దేశమునుంచి లభించింది. సరే రండి... అలా ఏమి అక్కడ జరిగింది చూసొద్దాం.**



20వ శతాబ్దంలో అతిపెద్ద సేవకునిగా ఎంచబడినవాడు స్మిత్ విక్లిస్ వోర్త్. ఒక రోజు ఆయన ఒక వ్యక్తి ఇంటికి విందుకు ఆహ్వానించబడ్డారు. ఆ మనిషికి రెండు కాళ్ళు లేదు. ఆహారం భోజనం చేసి ఇద్దరు కొంత సమయం మాట్లాడారు ఇతని పరిస్థితిని గురించిన ఒక భారం స్మిత్‌కి కలిగినది. ఆయన విశ్వాసముతో ఈ వ్యక్తిని చూసి, రేపు ఉదయం మీరు పాదముల కొరకు క్రొత్త పాదరక్షలను తీసుకొనండి అని చెప్పేసి తిరిగి వెళ్ళిపోయారు. ఈ వ్యక్తికి చాలా ఆశ్చర్యం; 'కాళ్ళు లేని నాకు క్రొత్త పాదరక్షలా?" అని తనలో నవ్వుకొన్నారు. కాని ఆ రోజు రాత్రి ఆయన నిద్రకు ఉపక్రమించేటప్పుడు ఆయనకు నిద్ర రాలేదు, దేవుడు ఆ వ్యక్తి వద్ద 'నీవు వెళ్ళి నా దాసుడు చెప్పినట్లుగానే చెయ్యి' అని చెప్పారు. కాబట్టి ఈయన వేకువజామున లేచి నగరమునకు వెళ్ళి దుకాణం తెరచుటకొరకు వేచియున్నాడు. కొంచెం సమయములో ఆ దుకాణము యొక్క వ్యాపారస్తుడు అక్కడికి వచ్చి ఈయనను చూసి, 'సార్ మీకు ఎటువంటి పాదరక్షలు కావాలి? మీరు తీసుకొనే పాదరక్షల యొక్క రంగును కొలతను చెప్పండి అన్నారు. ఇతను దానిని చెప్పుటకు కొంచెం సంకోచించగా అప్పుడే ఆ వ్యాపారస్తుడు ఇతని యొక్క పరిస్థితిని చూసి సరే సార్. మీకు మేము సహాయము చెయ్యలేము కాళ్ళు లేని మీరు ఎలా పాదరక్షలను ధరించగలరు? అన్నారు. అయితే ఇతను కూడా పరవాల్లేదు. నాకు నలుపు రంగులో, ఎనిమిది అంగుళాలతో ఒక పాదరక్షను ఇవ్వండి అని చెప్పినప్పుడు, ఆ దుకాణదారుడు ఆ పాదరక్షను తీసి ఇచ్చారు. ఈ మనుష్యుడు ఆ పాదరక్షలను తీసుకొని తన యొక్క ఒక కాళ్ళకు ధరించిన వెంటనే ఏమి ఆశ్చర్యం? ఆ కాళు వెంటనే ఎదుగుటకు ప్రారంభమయ్యింది. అలాగే తన యొక్క ఇంకొక కాళులోను పాదరక్షను ధరించగా ఆ కాళు కూడ ఎదుగుటకు ప్రారంభించింది. దీనిని చూస్తున్న దుకాణదారునికి ఏమి అర్థం కాలేదు. కాని ఈ మనిషి క్రొత్త పాదరక్షలతో మాత్రమే కాదు, క్రొత్త కాళుతో కూడ తన ఇంటికి తిరిగి వెళ్ళారు. ఈ సందేశము స్మిత్ వద్దకు చేరగా దీనిని గురించి ఆశ్చర్యపడలేదు, ఏలయనగా ఇది ఆయన ఎదురుచూసినదే.

**చూశారా ఫ్రెండ్స్, ఉజ్జీవపు రోజులలో దేవుని ద్వారా వినియోగించబడిన అపోస్తలులును, ఉజ్జీవ వీరులు ప్రకృతికి మించిన బలమైన కార్యములను దేవుని యొక్క శక్తిచేత చేసి యేసయ్యను సజీవునిగా నిరూపించారు. మనల్ని కూడా దేవుడు ఈ ఉజ్జీవపు రోజులలో వినియోగించుటకు చిత్తం కలిగియున్నారు. మన ద్వారా దేవుడు వీటన్నిటి కన్నా ప్రకృతికి అతీతమైన అద్భుతములను చేయుటకు సిద్ధముగా ఉన్నారు. కాని అందుకు పునాది విశ్వాసము, అప్పగింపుదల మాత్రమే. ఏమి friends మీరు రెడీనా? (సందేశములు కొనసాగును).**

# ప్రార్థించే హస్తముతో

మే 2025

## విద్యుత్తు కొరత

ఇండియా యొక్క విద్యుత్తు అవసరత 2027 వరకు సంవత్సరమునకు 6.3% హెచ్చించబడును అని అంచనావేయబడియున్నది. ఇంకా 2024-లో 5.8% విద్యుత్తు అవసరత హెచ్చించబడియున్నది. 2025-లో ఇండియా యొక్క గరిష్ఠ విద్యుత్తు ఆవశ్యకత 270 జిగా వాట్లును దాటును అని కేంద్ర విద్యుత్తు శాఖ అంచనావేసియున్నది. ఇండియా యొక్క మొత్తం విద్యుదుత్పత్తి సామర్థ్యం 83.8% హెచ్చించబడియున్నది. మార్చ్ 31, 2014 పరిస్థితి ప్రకారం 249 జిగావాట్లునుంచి నవంబర్ 30, 2024లో 457 జిగావాట్లుగా హెచ్చించబడియున్నది. వేసవి కాలములో గడచిన సంవత్సరం 20,830 మెగా వాట్ విద్యుత్తు అవసరత కలదు. ఈ సంవత్సరం 22 వేలు మెగా వాట్లు విద్యుత్తు అవసరం ఉండును అని అంచనావేయబడియున్నది.

### ప్రార్థనా విన్నపములు:



1) వేసవి కాలములో విద్యుత్తు నిరాటంకముగా లభించుటకును విద్యుదుత్పత్తి హెచ్చించబడుటకును ప్రార్థించుదాం.
2) వేసవి కాలములో విద్యుత్తు అవసరత ఎక్కువ అవుటచేత, విద్యుత్తు నిషేదం ఏర్పడకుండునట్లు ప్రభుత్వము చర్యలు తీసుకొనుటకు ప్రార్థించుదాం.
3) తమిళనాడుకే ప్రతిరోజు 15 వేల మెగావాట్ విద్యుత్తు అవసరము, అది వేసవికాలములో 17 వేల మెగా వాట్లుగా ఎక్కువగుటచేత ఆ యొక్క అవసరతలు నివృత్తి చేయబడుటకు ప్రార్థించుదాం.
4) గాలిమరల ద్వారా లభించే విద్యుత్తు సరైన పద్ధతిలో ఉత్పత్తి చెయ్యుటకు ప్రార్థించుదాం.



## ఉష్ణోగ్రత

2025వ సంవత్సరం ఇండియాలో ఉష్ణోగ్రత ఎక్కువగ ఉంటుంది అని ప్రపంచ వాతావరణ శాఖ హెచ్చరిక జారిచేసింది. గడచిన 2023-2024వ సంవత్సరం వేసవి కాలములో ఉష్ణోగ్రత ఎక్కువయ్యింది. ప్రత్యేకంగా 124 సంవత్సరములు లేని విధంగా ఉష్ణోగ్రత గడచిన 2024వ సంవత్సరం నమోదయ్యింది. గడచిన సంవత్సరం ఉష్ణోగ్రత స్థితి సాధారణ స్థితికన్నా 0.54 డిగ్రీ సెల్సియస్ ఎక్కువగా ఉండినది. ఇండియాలో మాత్రము కాదు, ప్రపంచమంతటా 2024వ సంవత్సరం 219 మోసకరమైన వాతావరణ సంఘటనలు జరిగినవి. 26 సంఘటనల ద్వారా 3700 మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలకొలది మంది వలసవెళ్ళియున్నారు. ఈ సంవత్సరం చరిత్ర చూడనిస్థాయికి ఉష్ణోగ్రత ఉన్నందువలన వేసవికాల రోగములు ప్రజలను ప్రభావితం చేయకుండునట్లు భద్రతా చర్యలు చేపట్టుట అవసరము. వేసవి కాలమును తట్టుకొనుటకు ప్రభుత్వము అనేక చర్యలు ప్రణాళికను సిద్ధం చేసి అమలుచేయునట్లు ప్రార్థించుదాం.

### ప్రార్థన విన్నపము:

1) వేసవి సెలవులలో ప్రజలను ఎటువంటి రోగములు తాకకుండునట్లు ప్రభుత్వము ముందస్తుచర్యలు చేపట్టుటకు ప్రార్థించుదాం.
2) వేసవి తాకిడివలన మరణములు సంభవించకుండునట్లు, దేవుడు కాల పరిస్థితులను మార్చుటకు ప్రార్థించుదాం.
3) చిన్నపిల్లలు మరియు వయోవృద్ధులు మీద దేవుని భద్రత కలుగునట్లు ప్రార్థించుదాం.
4) వేసవి ప్రాంతాలలో నిలిచి ఉద్యోగము చేసేవారు, ప్రభావితము కాకుండా కాపాడబడునట్లు ప్రార్థించుదాం.



# నీటి కరువు

ఇండియాలో చెరువులు, కొలనులు, వంకలు, సముద్రములు, ప్రవాహాలు అని పలురకాలైన నీటి నిల్వాలు కలవు. కాని 50%కన్నా ఎక్కువమంది ప్రజలకు శుభ్రమైన త్రాగునీరు లభించడం లేదు. శుభ్రమైన త్రాగునీరు లభించకుండా ప్రతి సంవత్సరం సుమారు 2,00,000 మంది మరణించుచున్నారు. ప్రస్తుతం పరిస్థితి ప్రకారం మనము ఇంకా నీటిని వినియోగించినట్లయితే, 2030-కంతా ఇండియాలో అవసరమైన నీటిలో సగం మాత్రమే లభించును. 2025వ సంవత్సరంలో, 1.8 బిలియన్ ప్రజలు పూర్తిగా నీటి కొరతను ఎదుర్కొనుచున్నారు. నీటి అవసరత ప్రతిరోజు ఎక్కువవుచున్న పరిస్థితిలో, సరైన ప్రణాళిక లేని కారణమువలన 2025వ సంవత్సరం ఇండియాలో కఠోరమైన నీటి కొరత ఏర్పడును అని హెచ్చరించుచున్నారు. ప్రపంచములో 19 దేశములు 50కన్నా ఎక్కువమంది నీటి అవసరతకు పొరుగు దేశములను నమ్మియున్నారు. ప్రపంచములో ముగ్గురిలో ఒకరికి అవసరమైన నీరు లభించుటలేదు. అయిదుగురిలో ఒకరికి పరిశుభ్రమైన మంచి నీరు లభించుట లేదు.

## ప్రార్థన విన్నపము:

1. వేసవి కాలములో నీటి లోటులేకుండా, నీటి నిల్వప్రాంతాలలో నీరు లోటులేకుండా లభించునట్లు ప్రార్థించుదాం.
2. శుభ్రమైన త్రాగునీరు లేకుండా, మరణములు ఏర్పడుట ఆటంకపరచబడి ప్రభుత్వము చర్య తీసుకొనునట్లు ప్రార్థించుదాం.
3. మంచినీటి కొరకు పొరుగు దేశములను నమ్ముకొనియున్న దేశములకు ఆయా దేశములలో మంచినీరు లభించునట్లు ప్రభుత్వం మంచి ప్రణాళికలను తీసుకొనునట్లు ప్రార్థించుదాం.
4. దేశములలో ఆశీర్వాదకరమైన వర్షము కురియుటకును, నీటి ఆటంకము లేకుండా లభించునట్లు ప్రార్థించుదాం.





# పబ్లిక్ పరీక్షా ఫలితాలు

గడచిన మార్చి నెల ఏప్రిల్ నెలలో 12, 11 మరియు 10వ తరగతులకొరకు వార్షిక పరీక్షలు నిర్వహించబడినవి. 12వ తరగతిలో 8లక్షల 21 వేల 57 విద్యార్థినీ విద్యార్థులు, 11వ తరగతిలో 8 లక్షల 23 వేల 261 విద్యార్థినీ విద్యార్థులు పరీక్ష వ్రాసియున్నారు. 10వ తరగతి పరీక్షలో 9 లక్షల 13 వేల 36 మంది వ్రాసియున్నారు. 12వ తరగతి పరీక్ష ఫలితాలు మే నెల 9వ తేదీన, 10వ తరగతి మరియు 11వ తరగతి పరీక్ష ఫలితాలు మే 19వ తేదీన విడుదల కాబోవుచున్నట్లు విద్యాశాఖ ప్రకటించియున్నది.

## ప్రార్థన విన్నపము:

1. పబ్లిక్ పరీక్ష వ్రాసి ఫలితాల కొరకు వేచియున్న ప్రతియొక్క విద్యార్థినీ విద్యార్థులకొరకు ప్రార్థించుదాం.
2. పరీక్ష ఫలితముల కొరకు వేచియున్న ప్రతియొక్కరు మంచి మార్కులు తీసుకొని విజయము సాధించుటకు ప్రార్థించుదాం.
3. విద్యార్థినీ విద్యార్థులు ఎదురుచూచుచున్న మార్కులు పొందుకొనునట్లు వారి ఎదురుచూపులు నెరవేరునట్లు ప్రార్థించుదాం.
4. ఓటమి నిమిత్తం ఏ విద్యార్థికూడా తప్పుడైన నిర్ణయములు తీసుకొనకుండా ఉండుటకు వారికి మానసిక ధైర్యము కలుగునట్లు ప్రార్థించుదాం.









# ఉజ్జీవపు విత్తనములు !

అడోనిరాం జడ్సన్ ఆగస్ట్ 9, 1788వ తేదీన మాస్, మాల్డనీస్ జన్మించారు. మూడేండ్ల బాలుడిగా ఉండేటప్పుడే లేఖనములో ఒక అధ్యాయం పూర్తిగా చదివి, కంఠస్థంగా చెప్పుటను చూసిన ఆయన యొక్క తండ్రి, ఆయనను బాగా విద్యనందించే పాఠశాలకు పంపారు. జడ్సన్ తన యొక్క 12వ వయస్సులో నేర్చుకొనుటకు మిక్కిలి కఠోరమైన గ్రీకు భాషను నేర్చుకొన్నారు.

ఎటువంటి అస్వస్థత లేకుండా ఆరోగ్యంగా ఉండిన జడ్సన్, ఆయన యొక్క 14వ వయస్సులో మరణిస్తారు అని తలంచిచూసే స్థాయికి కఠోరమైన ఒక వ్యాధిచేత మరణించబడ్డారు. అయినను ప్రభువు యొక్క కృపచేత అందులోనుంచి ఆయన అద్భుత స్వస్థతను పొందుకొన్నారు. జడ్సనుకు బాగ దగ్గరి స్నేహితుడైన ఒక నాస్తికుడు, దేవుని మీద నమ్మకమే లేనివ్యక్తి. జడ్సన్‌ని కూడా దేవుని మీద నమ్మకము లేనివ్యక్తిగా మార్చుటకు పలు సలహాలను చెప్పి, ఆయన యొక్క మనస్సును మార్చి ఆయనను దృష్టిమరల్చారు.



ఒకరోజు జడ్సన్ ఆయన యొక్క జీవితము, ఆలోచనలు మరియు నిర్ణయములు సమస్తము తప్పు అని తలంచి గ్రహించి వేదశాస్త్రం చదువుటకు కళాశాలలో చేరాలి అని తలంచారు. వెంటనే అది చెయ్యుటకు సాధ్యపడనందువలన మూడు నెలలు ఇంట్లో ఉండి పాత నిబంధన గ్రంథము, క్రొత్త నిబంధన గ్రంథము మొత్తము శ్రద్ధతో చదివి లేఖనమును అర్థం చేసుకున్నారు. క్రీస్తుకు తనను అప్పగించుకున్నారు. తాను ప్రభువు కొరకు చెయ్యవలసిన కార్యము ఒకటి కలదు అనేవిషయాన్ని గ్రహించారు. ఈ సమయములోనే "ఈస్ట్ ఇండియా కంపెనీ" అనే పుస్తకములో ఇండియాలో యేసు యొక్క సువార్త ప్రకటించే విధము, ఆ సువార్త ప్రజల మధ్యలో కలిగించే మంచి మార్పును తెలియజేసింది. దీనిని చదివిన జడ్సనుకు తాను కూడ ఇండియాకు వెళ్ళి మిషనరీగా సేవచేయవలెను అనే తలంపు, కోరిక కలిగినది. మిషనరీగా పనిచేసే కోరికతో ఇండియాలో గల కలకత్తాకు వచ్చారు. వచ్చిన కొద్ది రోజులలోనే మిషనరీ పనికి మనుష్యులు అవసరం లేదు అని చెప్పినప్పుడు, రాత్రికి రాత్రే పడవ ఎక్కి, చాలా శ్రమలకు మధ్యలో మయన్మారు (బర్మా) వెళ్ళి దేవునిసేవ చేశారు.

బర్మా బాషలో లేఖనమును తర్జుమా చేయవలెనన్న మిక్కిలి కోరికతో ఆ భాషను నేర్చుకున్నారు. అనేక వ్యతిరేకతలకు మధ్యలో తర్జుమా చేసి ముగించారు. ఈ భాషలోనే, ఒక రోజు ఒక గుంపు సైన్యాధికారులు జడ్సన్ ఇంటికి వచ్చి "నిన్ను రాజుగారు పిలుచుచున్నారు, వెంటనే బయలుదేరి రా" అని ఈడ్చుకొని వెళ్ళి మరణశిక్ష



ఖైదీగ  చెరశాలలో బంధించారు. పలు నెలలు మంచి ఆహారము లేకుండా కష్టపడ్డారు. ఆయన తొడుకొనియున్న దుస్తులు చింపివేయబడ్డాయి. అతని యొక్క చేతులు సంకెళ్ళచేత బంధించబడ్డాయి. జడ్సన్ రాజుగారి యొక్క ఖైదీ అయినందువలన ఆయన యొక్క ఇంటిలోని వస్తువులు, ఆస్థి సమస్తము స్వాధీనం చేసుకొనునట్లు అధికారులు పంపబడ్డారు. దీనిని ముందుగానే గ్రహించిన ఆయన సతీమణి ఆన్ జడ్సన్ (Ann Judson) తన యొక్క కొన్ని వస్తువులను, జడ్సన్ తర్జుమా చేసి యున్నవాటిని భద్రపరచి, కట్టి, గుంతను తవ్వి, ఒక స్థలములో పూడ్చి పెట్టియున్నారు. కొద్ది రోజులు గడచిన తరువాత దానిని తవ్వి పైకి తీసి, ఆ వస్తువులను ఒక తలదిండులో ఉంచి చెరశాలలో ఉండే జడ్సనుకు తీసుకొని వెళ్ళి ఇచ్చారు. దానిని ఆయన చదివి క్రమబద్ధీకరించవలసిన స్థలములో మార్పులుచేర్పులు చేసి మిక్కిలి తృప్తి ఆదరణ పొందారు.

ఒకానొక సమయములో ఆయనను ఆ చెరశాలలో నుంచి ఇంకొక చెరశాలకు మార్చారు. ఆయనతో తనతో పాటు ఆ తల దిండును తీసుకెళ్ళారు. చెరశాల అధికారులు తలదిండును తీసుకొని వెళ్ళకూడదు అని కోపంతో అతని చేతులలో నుంచి లాగి దూరంగా పారవేశారు. జడ్సన్ దుఃఖమును ఆపుకోలేక ఎలుగెత్తి ఏడ్చారు. ఎన్నో సంవత్సరాలుగా బర్మా భాషలో ప్రజలకు లేఖనమును అందించుటకు తీసుకున్న ప్రయాసములు సమస్తము నష్టమయిపోయినదే అని తలంచి బాగా కలత చెందారు. అయినను హృదయలోతులోనుంచి "ప్రభువా, ఈ ప్రజలు తమ మాతృభాషలో మీ యొక్క వాక్యములను ఎరిగి మిమ్మల్ని విశ్వసించి పట్టుకొనుటకు తీసుకున్న ఈ ప్రయాసమును సాతాను ఓటమిపాలు చెయ్యకూడదు. దీనికి మీరే బాధ్యతవహించండి" అని ప్రార్థిస్తూనే ఉన్నారు.

శర్వశక్తిమంతుడైన దేవుడు దానిని గురించి ఇంకొక ప్రణాళికను ఉంచియున్నారు. పెరికి విసిరివేయబడిన ఆ తలదిండును ఒక క్రైస్తవుడు కనుగొని లోపల ఉండే నిధిని చూసి ఆశ్చర్యపడ్డారు. ఆ పూర్తిచేయబడిన లేఖనము ముద్రించుటకు ఆయన లేఖన ఐక్యసంఘమును సంప్రదించి, వారు దానిని ముద్రించగా అందమైన బర్మా భాషలో లేఖనము విడుదలయినది. దీనిని ఎరిగిన జడ్సన్ యొక్క సంతోషమునకు హద్దే లేదు. తాను చెరసాలలో ఉండినను ఆ పనిని దేవుడు చాలా చక్కగా చేసి ముగించిన దానిని గురించి బాగా సంతోషించారు. ప్రభువు జడ్సన్ యొక్క హృదయప్రేలాపన ప్రార్థనను విన్నారు.

ఈ బర్మాలో సిలువ నిరంతరంగా నాటబడు వరకు నేను ఈ ప్రాంతమును వదిలి వెళ్ళుటలేదు అని యవ్వనస్థునిగా ఉండేటప్పుడే ధృఢసంకల్పముతో ఉన్నారు జడ్సన్. దాని ఫలితముగా 30 సంవత్సరములకు తరువాత బర్మాలో 63 ఆలయములు, 163 బోధకులు మరియు సేవకులు గాక, 7000కన్నా ఎక్కువ మంది బర్మా ప్రజలు యేసయ్యను అంగీకరించి ఆయన కొరకు జీవించుచున్నారు.

**1850లో జడ్సన్ జ్వరములో చేత బాగ ప్రభావితమయి చికిత్సకొరకు సముద్ర ప్రయాణము చేశారు. ప్రయాణించేటప్పుడు తన యొక్క 62వ వయస్సులో మరణించారు. జడ్సన్ యొక్క శరీరము సముద్రములో సమాధిచెయ్యబడినది. జడ్సన్ కాలు మోపిన ప్రాంతాలలో ఆయన వదిలి వెళ్ళిన పరిచర్యను ప్రస్తుతం పలువురు మిషనరీలు కొనసాగించుచున్నారు. ఇతని యొక్క జీవితములో బాధలు, శోధనలు, శ్రమలు కలిగినప్పటికిని దేవుడు జడ్సన్‌ను అద్భుతముగా కాపాడుచూ వచ్చారు. జడ్సన్ యొక్క పరిచర్య ఫలితముగా నేడు బర్మాలో వేలకొలది ప్రజలు క్రైస్తవులుగా ఉన్నారు. జడ్సన్ తన యొక్క జీవితము మొత్తము బర్మాకొరకే అప్పగించుకున్నారు.**

దీనిని చదువుచున్న ప్రియమైన యవ్వనస్థుడా! దేశము దాటుకొని వచ్చి దైవకార్యము చేసిన సేవకులను గురించి కొంచెం ఆలోచిస్తారా? పరాయి దేశస్థులు దేవునిని ఎరుగునట్లు మిమ్మల్ని అప్పగించుకోనెదరా? ఆ ఆహ్వానము మీకు ఉన్నదా? మీ యొక్క సంఘము దైవకార్యకర్తలను పంపు సంఘముగా ఉన్నదా? దైవాకార్య దాహము కలిగినవారిగా మీరు మారెదరా?






# మరలా చిగురించిన అంజూరప్పు చెట్టు

ప్రియమైన స్నేహితులకు యేసు క్రీస్తు నామములో ప్రియమైన శుభా కాంక్షలు...! మరలా చిగురించిన అంజూరపు చెట్టు చరిత్ర సంఘటనల ద్వారా మిమ్మల్ని కలుసుకొనుటలో మిక్కిలి సంతోషం.

**గడచిన నెలలో ఇశ్రాయేలు దేశము రూపొందించబడిన చరిత్రను తెలుసుకున్నాము. ఇశ్రాయేలు దేశమును 40 సంవత్సరములు పరిపాలించిన దావీదు రాజుకు. ఇశ్రాయేలు దేవుని కొరకు ఒక ఆలయమును నిర్మించవలెను అనే కోరిక ఉండినది. కాని దేవుడు 'నీవు నాకు ఆలయమును నిర్మించవద్దు, నీ కుమారుడైన సొలొమోను నాకు ఆలయమును నిర్మించును' అనెను.**

కాని దావీదు దేవుని కొరకు ఆలయమును నిర్మించుట కొరకు బంగారు, వెండి, ఇత్తడి, మ్రానులు అని విస్తారమైన సంపదని సేకరించి ఉంచారు. దావీదు కాలము తరువాత అతని యొక్క కుమారుడైన సొలొమోను రాజా ఇశ్రాయేలు దేశములో యెరూషలేము పట్టణములో మోరియా కొండమీద దేవుని కొరకు బ్రహ్మాండమైన దేవాలయమును నిర్మించారు.



(ఈ మోరియా కొండమీదనే అబ్రాహాము ఇసాకును బలి అర్పించుటకొరకు తీసుకొని వెళ్ళబడిన కొండ). యెరూషలేము దేవాలయము నిర్మించుటకు నేటి ఇండియా రూపాయల విలువ ప్రకారం దాదాపు 166 లక్షల కోట్ల రూపాయలు అని లెక్కించబడియున్నది. అలాగైతే ఎంత బ్రహ్మాండమైన దేవాలయము అని ఇప్పుడు మీకు అర్ధమయి ఉంటుంది.

ఈ బ్రహ్మాండమైన యెరూషలేము దేవాలయము, బబులోనును పరిపాలించిన నెబుకద్నెజరు అనే రాజు చేత క్రీ.పూ.583లో కూల్చివేయబడినది (అప్పటి బబులోను దేశమే ప్రస్తుతం ఈరాక్ దేశము). యెరూషలేము దేవాలయములో గల వెలకట్టలేని నిధులను బబులోనీయులు దోచుకొనివెళ్ళారు.

కోరేషు రాజా బబులోను దేశమును పరిపాలించిన దేశములో జెరుబాబ్బేలు అనే సేవకుడిని ప్రభువు లేపి

(క్రీ.పూ.536 – క్రీ.పూ.519 మధ్యకాలములో) రెండవ దేవాలయము నిర్మించి ముగించబడినది.

రెండవ సారి నిర్మించబడిన దేవాలయం రోజులు గడిచేకొలది పాతదైనది. దీనికి మధ్యలో (Page No.33) అనేకుల యొక్క పరిపాలన కాలములు మారుతూనే ఉన్నది. అనగా యెరూషలేము పట్టణమును పలువురు రాజులు మార్చి మార్చి ప్రభుత్వము చేయుచువచ్చారు. హేరోదు రాజు పరిపాలించే కాలములో యూదులను సంతోషింపజేయుటకొరకు రెండవ దేవాలయమును ఆధునీకరించాడు.

యేసు జీవించిన కాలములో ఈ రెండవసారి ఆధునీకరించబడిన దేవాలయమే ఉండినది. యేసు ఈ దేవాలయమును గురించి ఒక రాయి మీద ఇంకొక రాయి ఉండకుండునట్లు అని చెప్పారు.

ఆయన ఈ కట్టడములు మీరు చూచుచున్నారే, వాటిలో రాతిమీద రాయి యుండకుండ అవి పడద్రోయబడు దినములు వచ్చుచున్నవని చెప్పెను. (లూకా 21:6).

యేసయ్య కాలమునకు తరువాత అనగా యేసు మనిషిగా జన్మించి, ఎదిగి, అద్భుతములను చేసి, తన ప్రాణమును ఇచ్చి, సజీవుడైన తరువాత పెంతకోస్తు ధినమందు పరిశుద్ధాత్ముడు మేడ గదిలో ప్రార్థించిన శిష్యుల మీద కుమ్మరించబడ్డారు. ప్రార్థన ఆత్మ కుమ్మరించబడినది. వైరాక్యముతో శిష్యులు పరిచర్య చేశారు. శక్తి బయలుపరచబడినది. విస్తారమైన ప్రజలు గుంపులు గుంపులుగా రక్షించబడ్డారు. విస్తారమైన సంఘములు పెరిగినది. యెరూషలేములో కుమ్మరించబడిన ఉజ్జీవ జ్వాల యూదయ సమరయ దేశములయందంతట విస్తరించబడినది. ఈ ఉజ్జీవ జ్వాల పొరుగు దేశములలోను, ద్వీపములలోను, ఖండములలోను, రోమా నగరములయందంతటను కుమ్మరించబడినది.

ఈ ఉజ్జీవము జ్వాల కుమ్మరించబడవలెను అని ప్రార్థించండి. ప్రభువు మీ మీద ఉజ్జీవ జ్వాలను




కుమ్మరించును. ప్రభువు మీ మీద ఉజ్జీవ జ్వాలను కుమ్మరించును. మీరు కూడా అగ్ని జ్వాలలుగా మండి ప్రకాశించవలెను.

**అంత్యదినములయందు నేను మనుష్యులందరిమీద నా ఆత్మను కుమ్మరించెదను మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు మీ యౌవనులకు దర్శనములు కలుగును మీ వృద్ధులు కలలు కందురు. ఆ దినములలో నా దాసులమీదను నా దాసురాండ్రమీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు. ( అపో. 2:17,18)**

**ఆ కాలములో అనగా రోమీయులు పరిపాలించిన కాలములో క్రీ.శ.70వ సంవత్సరములో యెరూషలేము దేవాలయము, అనగా రెండ దేవా లయము అగ్నికి ఆహుతి కాబడినది. ఇశ్రాయేలీయులు చెదరివేయబడ్డారు. ఇశ్రాయేలు వంశీయులు ఇశ్రాయేలు దేశములో లేదు. ఒక యూదుడు కూడ ఇశ్రాయేలులో లేదు. ఇశ్రాయేలు దేశము లేదు. ఇశ్రాయేలు అనే పేరు ప్రపంచ పటమునుంచి తొలగించబడినది. యెరూషలేము దేవాలయము అగ్నికి ఆహుతి కాబడినది. ఇశ్రాయేలు దేశము నశించిపోబడినది.**

ప్రియమైన స్నేహితుల్లారా, మరలా చిగురించిన అంజూరపు చెట్టును గురించి ఇంకా రాబోవు నెలలో చూద్దాం.




## చంద్రయాన్ – 5 ప్రణాళికకు కేంద్ర ప్రభుత్వం అనుమతి: ఇస్రో అధికారి వెల్లడి

చంద్రయాన్-5 ప్రణాళిక కొరకు అనుమతి కేంద్ర ప్రభుత్వము నుంచి మూడు రోజులకు ముందుగా పొందుకొనియున్నాము. ఈ ప్రణాళికలో జపానుతో కలిసి మేము పనిచేయబోవుచున్నాము. ఇది, చంద్రయాన్-5 ప్రణాళికలో సాంకేతిక సామర్థ్యాలను ఇంకా పెంపొందించును అని నమ్మబడుచున్నది. 2023 ఆగష్టు 23-న చంద్రయాన్-3 విజయవంతముగ దక్షిణ ధృవములో ఎటువంటి నష్టము లేకుండా నెలకొల్పిన సాఫ్ట్ ల్యాండింగ్ ద్వారా విక్రం ల్యాండర్ ద్వారా నేలమీదికి దింపింది. దీని ద్వారా, ఈ చరిత్రను సృష్టించిన ప్రపంచములో నాలుగవ దేశము అనే పేరును రష్యా, అమెరికా, చైనా తరువాత ఇండియాకు లభించింది. చంద్రయాన్-5 ప్రణాళిక చంద్రుడిని పూర్తిగా పరిశోధించే ఉద్దేశము కలిగినది. కాబట్టి, చంద్రయాన్ 3-లో వినియోగించబడినటువంటి చిన్న రకాలైన రోవర్ ఇందులో బాగముపంచుకొనదు. అందుకు బదులుగా 250 కిలో బరువు కలిగిన పెద్ద రోవరును పంపి చంద్రయాన్ ఉపరితలములో వివరంగా పరిశోధించబోవుచున్నాము. ఈ విధంగా నారాయణన్ తెలియజేశారు.

చంద్రయాన్-1 ప్రణాళిక 2008-వ సంవత్సరములోను, చంద్రయాన్-2 ప్రణాళిక 2019-వ సంవత్సరములోను విజయవంతముగా ప్రయోగించబడినది. చంద్రయాన్-4 ప్రణాళికలో 2027-కంతా పూర్తిచేయుటకు ఇస్రో నిర్ణయించుకొనియున్నది. ఈ ప్రణాళిక ద్వారా చంద్రని ఉపరితలములోగల చిత్రములను సేకరించుటకు ప్రణాళికను సిద్ధంచేసియున్నది. చంద్రయాన్-5 మరియు 6-వ ప్రణాళికకు తరువాత పదిసంవత్సరములలో నెరవేర్చుటకు ఇస్రో ప్రణాళికను సిద్ధపరచియున్నది. ఇది, అంతరిక్ష శాఖలో 44 బిలియన్ డాలర్ మైళ్ళను తాకుటకు అనుకూలంగా ఉండును. చంద్రయాన్ ప్రణాళికలను ఇంకా పర్యవేక్షించుటకు ప్రణాళికను ఇస్రో ప్రణాళికను అమలుచేయబోవుచున్నది. ఇది, అంతరిక్షమునకు మనుష్యులను పంపు ప్రణాళిక అవుతుంది.

- మార్చ్ 8, హిందు తమిళ్ దిక్కు.

# కలలో నుంచి Canva



ప్రియమైన యవ్వన సాధకులకు, నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు! జీవితములో మనము నేర్చుకొనవలసిన ముఖ్యమైన పాఠము ఏమనగా, అందరివద్దను భవిష్యత్తును గురించిన పాఠము ఏమనగా, అందరివద్దను భవిష్యత్తును గురించిన కలలు ఉండును. కాని దానిని కలగా మాత్రమే ఉండినట్లయితే, మనము సాధించలేదు. కాని కలను నెరవేర్చుటకు ఏదైన ప్రయత్నము చెయ్యుటకు నేర్చుకున్నామంటే, ఖచ్చితంగా మనము విజయము సాధించుటకు సాధ్యపడుతుంది. అలా తన కలను నిజంచేసుకున్న సాధకులయొక్క జీవితము మీ ముందు...

మెలనీ పెర్కిన్స్ (Melanie Perkins) 1987వ సంవత్సరం ఆస్ట్రేలియా యొక్క Perth నగరములో జన్మించారు. మెలనీ తన యొక్క పాఠశాల రోజులలో హస్తకళావస్తువులను రూపొందించి అమ్ముచూ వచ్చారు. చిన్న వయస్సునుంచే వ్యాపార రంగములో ఆసక్తి కలిగియుండేవారు. విశ్వవిద్యాలయములో చదివేటప్పుడు, అద్భుతమైన మరియు గ్రాఫిక్ డిజైన్ సున్నితంగా చాలా చిక్కులు కలదిగా ఉండుటను గమనించిన ఇతనికి వాటిని సులభమైనదిగా మార్చవలెను అనే తలంపు వచ్చినది. ఇందువలన 2007వ సంవత్సరం మెలనీ తన సభ్యుడైన Chieff Obrecht తో కలిసి Fashion Books అనే ఆన్‌లైన్ డిజైన్ platformను రూపొందించారు. మెలని యొక్క కల ఆన్‌లైన్ డిజైన్ platformను రూపొందించి అందులో విజయము సాధించవలెను అనేదే. 2013వ సంవత్సరం మెలనీ, Chiff Obrecht మరియు Cameron Adans కలిసి Canva సంస్థను ప్రారంభించారు. ప్రారంభ రోజులలో మెలనీ పెట్టుబడిదారులవద్ద తన యొక్క ఆలోచనను తీసుకొని వెళ్ళినప్పుడు, పలుమరు దానిని తిరస్కరించారు. కానీ తన కలను నెరవేర్చుటకు ప్రయత్నాన్ని కొనసాగించి ముగింపులో విజయమును చూశారు.

దీనిని చదివే స్నేహితులారా! మీ కలలను విజయముగా మార్చుటకు, సమస్తము ఎదుర్కొనుటకు నేర్చుకొనవలెను. కలను వదిలివేయకుండ, దానిని నెరవేర్చుటకు మెలనిలాగ పోరాడవలెను. విజయము దూరముకాదు; అది మీ వద్దనే ఉన్నది. కల నెరవేరుట, కలగా ఉండిపోవుట మీ వద్దనే ఉన్నది...!

# ఏమి చదువుదాం!!

పదవ తరగతి, 12వ తరగతి పరీక్ష వ్రాసి, ఫలితాల కొరకు వేచియుండే విద్యార్థినీ, విద్యార్థులు! ఎక్కువ మార్కులు సాధించిన సబ్జెక్టు గణితం ఎంచుకొనవద్దు అనే ఎటువంటి బలవంతము లేదు. మీ ద్వారా ఏ గ్రుపు తీసుకుంటే చదువుటకు సాధ్యపడుతుందో ఆ సబ్జెక్టు గ్రుపును తీసుకొని చదువవలెను. తల్లిదండ్రులు చెప్పుచున్నారు, స్నేహితులు చెప్పుచున్నారు అని మీ ద్వారా చదువుటకు సాధ్యపడని సబ్జెక్టు గ్రుపును తీసుకొని చదువవద్దు.





## పట్టభద్ర చదువు

11వ తరగతిలో చేరేందుకు ముందు, కళాశాలలో ఏ సబ్జెక్టు గ్రుపును ఎంపిక చేయబోవుచున్నారు అనే దానిని ఎంపిక చేసిన తరువాత, ప్లస్ 1 సబ్జెక్టు గ్రుపులను ఎంపిక చెయ్యండి. బదులుగ, ఎక్కువ మార్కుల కారణముగా, గణితం సబ్జెక్టు తీసుకొని, ప్లస్ 2కు తరువాత, బి.కామ్., చదువుటకు సాధ్యపడుతుందా అని ఆలోచించకూడదు. అదే విధంగా, ఇంజనీరింగ్ చదువులో చేరాలి అంటే, ఆ సబ్జెక్టు గ్రుపు తగినది అనే విషయాన్ని ఇప్పుడే నిర్ణయించవలెను. సి.ఏ., చదువుటకు ఆ సబ్జెక్టు గ్రుపును ఎంపిక చెయ్యవలెను. వ్యవసాయం మరియు పశువుల సంవర్ధక శాఖ చదువులకు, ఇప్పుడే, ఏ సబ్జెక్టు గ్రుపును ఎంపిక చెయ్యవలెను అనేదానిని ముందుగానే నిర్ణయించి, దానికి తగిన సబ్జెక్టు గ్రుపును ఎంపిక చెయ్యవలెను.

## పాలిటెక్నిక్ చదువు

మార్కులు తక్కువగా ఉన్నది: ప్లస్ 1 చదువుటకు ఇష్టం లేదంటే, పాలిటెక్నిక్ లో డిప్లోమా చదువవచ్చును. ఈ చదువును మూడు సంవత్సరములలో ముగించిన తరువాత, వారు నేరుగా ఇంజనిరింగ్ గ్రుపులో, రెండవ సంవత్సరం చేరవచ్చును ఇంకా, డిప్లోమా చదువును ముగించిన తరువాత, పరిశ్రమ ఇంకా కార్పోరేట్ సంస్థలలో పనిచేస్తూనే, తాత్కాలిక సమయములో, B.E., - B.Tech., చదువులోను చేరవచ్చును.

## సబ్జెక్టు గ్రుపు ఎంపిక చేయుటలో శ్రద్ధవహించండి.

- పదవతరగతిలో ఎక్కువ మార్కులు సాధించినను మీ ద్వారా దేనిని చదువుటకు సాధ్యపడుతుందో నిర్ణయించుకొని, అందుకు తగిన సబ్జెక్టు గ్రుపులను ఎంపిక చెయ్యవలెను.
- వైద్య వృత్తి చదువుటకు ఇష్టం ఉండినట్లయితే, "నీట్" పరీక్షను వ్రాయుటకు, ప్లస్ 1లో నుంచే సిద్ధపడవలెను. అందుకొరకైన శిక్షణ తీసుకొనుట గురించి, ఇప్పుడే నిర్ణయించుకొనవలెను.
- ఐ. ఐ.టీ., - ఎన్.ఐ.టీ., వంటివాటిలో, ఇంజనీరింగ్ చదవాలి అంటే, అందుకు, JEE, ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించవలెను. దానికి కూడా ఇప్పుడే నిర్ణయించుకుని, సబ్జెక్టు గ్రుపును ఎంపిక చెయ్యవలెను.
- వృత్తివిద్యా సబ్జెక్టు తీసుకొన్నట్లయితే, ప్లస్ 2కి తరువాత, ఇంజనీరింగులో కొన్ని సబ్జెక్టు గ్రుపులు మాత్రమే చదువుటకు సాధ్యపడుతుంది. దానిని గురించి, విద్యార్థులు తెలుసుకొని అందుకు తగిన సబ్జెక్టు గ్రుపులు ఎంపిక చెయ్యవలెను.

